www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 9 సెప్టెంబర్ 2023
5
అన్నమయ్య

20 మందికి కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో సొసైటీ కాలనీలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో 20 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించామని అధ్యక్షులు లయన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు. శుక్రవారం కంటి శస్త్రచికిత్సలు పూర్తి చేసుకొన్న వారితో కలిసి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ అంధత్వ నివారణ కోసం ప్రత్యేక విజన్‌తో అందుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని తెలిపారు. కంటి చూపు సమస్యతో వచ్చినవారు కంటి వెలుగులతో సంతోషంగా సాగనంపడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని క్యాంపుల ద్వారా పేదలు అందత్వానికి పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో ఎంజెఎఫ్, పిఆర్ఒ లయన్ గౌతమ్‌రెడ్డి, లయన్స్ ఐ హాస్పిటల్ ఛైర్మన్ లయన్ భాస్కర్ నాయుడు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లు చేసుకున్నవారితో లయన్స్ క్లబ్ సభ్యులు

'జగనన్నకు చెబుదాం' అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దు

- ప్రజల నుంచి వినతుల స్వీకరణలో కలెక్టర్ గిరీష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-గాలివీడు

ప్రభుత్వం జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజాసేవకే అంకితమై ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలనే ఉద్దేశంతో నేటి నుంచి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. అధికారులందరూ ప్రజల సమస్యలకు త్వరితగతిన, వేగవంతమైన పరిష్కారం లభించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయాలు వచ్చిన తర్వాత చాలావరకు ఆయా గ్రామాలలోనే సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు రాసుకుని పరిష్కరిస్తున్నారన్నారు. గాలివీడు మండలంలో ఎక్కువగా 22-ఎ, చుక్కల భూములు, హౌసింగ్, తాగునీటి సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలన్నీ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అర్జీ సమర్పించి పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో 150 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులను ఆయా శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులకు సంబంధించి వచ్చే వారం రోజుల లోపల ఆక్షన్, టేకెన్ రిపోర్ట్ తమకు సమర్పించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆక్షన్, టేకెన్ రిపోర్ట్ పంపడం జరుగుతుందని జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలకు తీసుకున్న చర్యలపై రిపోర్ట్ స్పష్టంగా క్లియర్‌గా ఉండాలని ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వైసిపి ఎంపిపి యదుభూషణ్‌రెడ్డి, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, తహశీల్దార్ దైవాదీనం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించి అందిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలన చేస్తున్నామని, తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేస్తున్నామని కలెక్టర్ గిరీష తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన అంశంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తయిందన్నారు. సదరు పరిశీలన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు అందజేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించామన్నారు. డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను ఒకటికి రెండుసార్లు మరలా పరిశీలించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి నేటి వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి ఫామ్ 9లో 1403, ఫామ్ 10లో 3092, ఫామ్ 11లో 858, ఫామ్ 11ఎ లో 234, ఫామ్ 11బిలో 36 క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ దరఖాస్తులు అందాయని వాటిని అన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించామని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గతంలో డిలీటైన ఓట్లను పోలింగ్ స్టేషన్ వారీగా బిఎల్ఒలు పరిశీలించారన్నారు. 2022 జనవరి 6వ తేదీ ప్రత్యేక ఓటర్ జాబితా సంక్షిప్త సవరణ నుంచి నేటి వరకు 21 వేల డెత్, 7 వేల షిఫ్ట్, 3 వేల రిపీటెడ్ అయి తొలగించిన ఓట్లను పోలింగ్ స్టేషన్ వారీగా ఆయా బిఎల్ఒలు పరిశీలించారని పేర్కొన్నారు. సాంకేతికపరంగా కొన్ని ఓట్లు డిలీట్ అయి ఉంటాయని ఇందులో ఇంకా రాజకీయ పార్టీలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని చెప్పారు. జంక్ ఓటర్లను పరిశీలిస్తున్నామని ఇంకా ఎక్కడైనా ఒకే డోర్ నెంబర్లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్‌పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఒక వారంలోపు పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై తనకు నివేదిక సమర్పించాలని నియోజకవర్గ ఈఆర్వోలను ఆదేశించారు. రాజకీయ పార్టీల నుంచి పోలింగ్ స్టేషన్ వారీగా డోర్ నెంబర్ నాట్ అవైలబుల్

రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

అని జాబితాలు ఇచ్చారని ఇందుకు సంబంధించి మున్సిపల్ డోర్ నెంబరు, ఓటర్ జాబితాకు సంబంధించి డోర్ నెంబరు వేరుగా ఉంటాయని వీటిని సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి ఓటరు దరఖాస్తు చేసుకున్న పిదప ఆ మార్పు జరిగిందా లేదా అని తెలుసుకోవడానికి ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాను అందుబాటులో ఉంచాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అక్టోబర్ 17 నాటికి డ్రాఫ్ట్ రోల్ పబ్లిష్ చేస్తామని అప్పుడు ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో ఎలెక్టోరల్ జాబితాను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ చర్చించి పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్‌డిఒలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి, ఆయా నియోజకవర్గాల ఇఆర్‌ఒలు, తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి -రాయచోటి టౌన్

ప్రభుత్వం నాలుగు నెలల నుంచి ఎపి బాలయోగి గురుకుల పాఠశాలలకు సంబంధించిన ఆహార బిల్లులను ఇంతవరకు చెల్లించకపోవడం చాలా దుర్మార్గమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో వారు మాట్లాడుతూ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో బాలయోగి గురుకుల పాఠశాలలకు సంబంధించిన క్యాంటీన్ కాంట్రాక్టర్ల పరిస్థితి చాలా దయనీయంగా తయారైంద న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతినెల రెండుసార్లు అనవసరమైన స్కీములను ప్రవేశపెట్టి బట్టన్ నొక్కడం ఆనవాయితీగా మారిందని మండి పడ్డారు. ప్రభుత్వం సకాలంలో ఆహార బిల్లులను విడుదల చేస్తే సదరు కాంట్రా క్టర్లు విద్యార్థులకు మంచి ఆహారం అందించగలరని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలకు కొన్ని వేల కోట్ల రూపాయల బిల్లులు నాలుగు నెలలుగా విడుదల చేయకుండా పెండింగ్‌లో పెట్టడం ఎంతవరకు సమంజ సమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బాలయోగి గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, స్వీపర్లకు, వంట మనుషులకు సకాలంలో జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే బాలయోగి గురుకుల పాఠశాలలకు సంబంధించిన అన్ని బిల్లులు తక్షణం విడుదల చేసి కాంట్రాక్టర్లకు, విద్యార్థులకు కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ ఎస్.ఎం.డి.గౌస్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ గోల్డ్ అల్లా బకష్, డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్, మాజీ పట్టణ అధ్యక్షులు శర్వాని ఫారుక్ ఖాన్, దర్బార్ బాషా, మైనార్టీ సెక్రటరీ యహియా బాషా, షరీఫ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ట్యాబ్‌ల వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ

ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న సుధాకర్

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేత ట్యాబ్‌లు ఎలా వినియోగిస్తే నాణ్యమైన ఫలితాలు సాధించవచ్చు అనే అంశంపై ఉపాధ్యాయులకు పీలేరులో శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సమగ్ర శిక్ష గణాంకాధికారి, నోడల్ అధికారి సుధాకర్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం విజి నటరాజన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి వై.జ్ఞానేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన పీలేరు నియోజకవర్గం పరిధిలోని పీలేరు, కలికిరి, కలకడ, కెవి పల్లి, వాల్మీకిపురం మండలాల బైజూస్ ఆప్ నోడల్ ఉపాధ్యాయులు, సిఆర్పీలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ అధికారులు మాట్లాడుతూ గత ఏడాది విద్యార్థులకు టాబ్‌లలో బైజూస్ యాప్ వినియోగంపై తగిన అవగాహన లేక సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తాయన్నారు. వాటిని అధిగమించడానికి ఈ శిక్షణ బాగా ఉపకరిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సమస్యల్ని అధిగమించడం కోసం ఓటిపి విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. దీనివల్ల భవిష్యత్తులో విద్యార్థులు వేర్వేరు యాప్‌ల వినియోగించకుండా నిరోధించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయాలందరూ బాధ్యతతో విద్యార్థుల ట్యాబ్‌లను సరిచేసి వారికి అందుబాటులోకి తెచ్చి, నాణ్యమైన విద్య అందేలా చూడాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల ట్యాబ్‌లను ప్రతి శుక్రవారం ఇంటర్నెట్‌కు కనెక్ట్ చేస్తే అందులోని యాప్లన్నీ వాటంతట అవే అప్డేట్ అవుతాయన్నారు. వాటిలో ఏవైనా సాంకేతిక వరమైన సమస్యలు తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో డిజిటల్ సహాయకులకు ఇచ్చి సరి చేసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి, ట్యాబ్‌ల వినియోగంపై పలు రకాల సలహాలు, సూచనలు అందించారు. సహాయ జిల్లా నోడల్ అధికారి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి పుట్టిన రోజు వేడులకను శుక్రవారం రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవతనగర్‌లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు శ్రీనివాసరెడ్డి సారధ్యంలో పార్టీ శ్రేణులు సమాయాతమై టిడిపి విజయం కోసం ఐకమత్యంతో పనిచేయాలన్నారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు అయూబ్, సత్య, బాబాజన్, శంకర్‌రెడ్డి, నాగేంద్ర, ఎన్.బి.కె.రామ్మూర్తి, నాదెండ్ల అరుణ్ తేజ, శ్రీరాములు, నాగరాజు, శ్రీనివాసులు, కుమ్మర సూరి పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి పాలనలో కరెంటు తీగ అవసరం లేకుండానే విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొడుతోందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి కోతల, కూతల, వాతల ప్రభుత్వం అన్నారు. జగన్ రెడ్డి తన పేరును బాదు డు రెడ్డిగా పేరు మార్చుకొంటే మంచిదని ఎద్దేవా చేశారు. వైసిపి అధి. కారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇంకా తగ్గి స్తామని ఎన్నికలకు ముం దు జగన్ ఊరు వాడలో దండోరా వేశారని చెప్పా రు. అధికారంలోకి వచ్చాక పెంచుడే పెంచుడు అన్న రీతిలో విద్యుత్ బిల్లులు పెంచారని వాపోయారు. నాలుగేళ్లలో 8 సార్లు కరెంటు ఛార్జీలు పెంచినట్లు చెప్పారు. అదనపు భారం రూ. 50 వేల కోట్లు వేశారని తెలిపారు.

11 నుంచి తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

డాక్టర్ వైఎస్‌ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థుల అకడమిక్ సెషన్‌లు ఈ నెల 11 నుంచే ప్రారంభమవుతాయని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అకడమిక్ టైమింగ్స్ ప్రకారం 11న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని పేర్కొన్నారు.

విద్యుత్ బకాయిలపై దృష్టి : ఎస్ఇ

ప్రజాశక్తి - కడప

విద్యుత్ కార్యాలయానికి వచ్చిన ఫైళ్లను ఎప్పటికప్పుడూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని, విద్యుత్ బకాయిలపై దృష్టి సారించి వసూళ్లుచేయాలని విద్యుత్ ఎస్ఇ రమణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడప విద్యుత్‌భవన్‌లోని తన ఛాంబర్‌లో వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్రమంగా పనిచేయని వారిపై శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని వివిధ రకాల రోజువారి పనుల పురోగతిపై పరిశీలించాలని తెలియజేశారు. విద్యుత్ సేవలకు సంబంధించి అనుమతులు యుద్ధ ప్రాతిపదికన జారీ అయ్యేవిధంగా పనులు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యాలయంలో ఎవరి వద్దా ఫైళ్లు పెండింగులో ఉండకూడదని హెచ్చరించారు. ఈ-ఆఫీస్ పద్ధతి ద్వారా పనులు చేయాలని ఆదేశించారు. పని చేయని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించ వద్దని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిపాలన, అకౌంట్స్, టెక్నికల్ విభాగం వారు పాల్గొన్నారు.

దూదేకుల సంఘం మండల అధ్యక్షులుగా అజీజ్

పీలేరు: దూదేకుల సంక్షేమ సంఘం మండల నూతన అధ్యక్షులుగా తలుపులకు చెందిన పాలగిరి రెడ్డి అజీజ్ ఎంపికయ్యారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పాలగిరి మౌలా శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా రాజకీయాల్లో అందరూ ఎదగాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మన సామాజిక సమస్యలు ఎవరో ఒకరు ముందుండి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం రాయచోటి మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజ్ రెహమాన్ మాట్లాడుతూ దూదేకుల సోదరులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు అందరం కృషి చేయాలని చెప్పారు. అజీజ్ మాట్లాడుతూ దూదేకుల సమస్యలు పరిష్కరించడంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలియజేశారు.

పాలగిరి రెడ్డి అజీజ్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజంపేటఅర్బన్: మండలంలోని బ్రాహ్మణపల్లి 220 కెవి సబ్ స్టేషన్‌లో 33/11 కెవి లైన్లకు సమీపంలో ఉన్న చెట్లు తొలగించే కార్యక్రమం, మరమ్మత్తులు ఉందని ఎపిఎస్‌పిడిసిఎల్ డిఇఇ ఎం.సరేంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కెవి బ్రాహ్మణపల్లి, ఆకేపాడు, తాళ్ళపాక, హెచ్.చెర్లోపల్లి, కట్టకిందపల్లి, కొండ్లోపల్లి, దొండ్లోపల్లి, రెడ్డిపల్లి, వత్తలూరు, బావికాడపల్లి, కొండూరు, పెనగలూరు, బెస్తపల్లి, మందరం పరిధిలోని ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' శని వారం ఉద యం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిలిపి వేస్తామన్నారు.

డిపో సమస్యలపై ఉద్యోగులతో చర్చిస్తున్న ఆర్‌ఎం రాము

ఆర్‌టిసి డిపోలో ఆర్‌ఎం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు ఆర్టీసీ డిపోను జిల్లా ప్రజా రవాణాధికారి పి.రాము శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండు ప్రాంతాన్ని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవలని ఆదేశించారు. బస్టాండు పైకప్పు సిమెంట్ పెచ్చులు ఊడి పడిపోయిన ప్రదేశాలను పరిశీలించి సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో మాట్లాడారు. ప్రయాణీకుల భద్రతా దృష్ట్యా త్వరగా పనులు చేపట్టాలని సూచించారు. ఎర్నింగ్ విభాగాన్ని సందర్శించి సిఐఎస్ మైగ్రేషన్ జరుగే విధానాన్ని పరిశీలించి, తగు సూచనలు ఇచ్చారు. బస్టాండులోనీ ఖాళీ జాగాలను ఒఎస్ 15 ఏళ్ల విషయంగా వ్యాపారులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. డిపోలోని డ్రైవర్, కండక్టర్ల విశ్రాంతి గదిలను పరశీలించారు. ప్రత్యేక తరహా బస్సు సేవల ద్వారా ఆదాయం పెంపుకు విలువైన సూచనలిచ్చారు. ఈ తనిఖీల్లో డిపో మేనేజర్ బండ్ల కుమార్ పాల్గొన్నారు.

సంప్రదాయక ఆధునికులు వానవిల్లు రవి

ప్రజాశక్తి- కడప అర్బన్

సంప్రదాయ కవిత్వంలోని మేలిమిని స్వీకరించి ఆధునిక మానవ జీవితానికి అవసరమైన సందేశాన్ని అందించిన సాంప్రదాయక ఆధునికులు వానవిల్లు కె.రవి అని యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఎన్. ఈశ్వర రెడ్డి అన్నారు. 'వానవిల్లు కె.రవి రచనల్లో న్యాయ, కవిత్వ విలువలు ' అనే అంశంపై ఉత్తర ప్రదేశ్ లక్నోలోని అమిటీ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ సదస్సు ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించిన మాట్లాడారు. రవి కవిత్వంలో ప్రాంతీయ అస్తిత్వం, దేశభక్తి, విశ్వ మానవ కల్యాణం అనే గుణాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. న్యాయవాదిగా తనకు లభించిన అనుభవాన్ని రచనల్లోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో అమిటీ విశ్వవిద్యాలయ ప్రో ఛాన్సలర్ డాక్టర్ అనిల్ కుమార్, రాజస్తాన్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు లక్ష్మి అయ్యర్, అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కవల్ జీత్ సింగ్ రాఖ్ర , అజ్మీర్ డిఎవి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్‌లక్ష్మీ కాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల నిర్వహించనున్నట్లు ఎంఇఒ వెంకటసుబ్బయ్య, మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జిలానిబాషా ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. 2023- 24 క్రీడా సంవత్సరానికి సంబంధించిన స్కూల్ గేమ్స్ పోటీలు ఈనెల 11 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ముందుగా మండల, తరువాత నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలుంటాయన్నారు. మొత్తం తొమ్మిది క్రీడ విభాగాలను మూడు వేదికలలో నిర్వహించనున్నారని పేర్కొన్నారు. కొత్తమాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్,షటిల్, యోగా పోటీలు నిర్వహిస్తారన్నారు. 12న ఒంటిమిట్ట హై స్కూల్‌లో వాలీబాల్, త్రో బాల్, కబడ్డీ, 13న మంటపం పల్లి హైస్కూల్‌లో ఖో ఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ s పోటీలలో పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌కు మంత్రులు క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి డిమాండ్ చేశారు. కమ్మవీధిలో జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ జూలై 11వ వారాహి యాత్రలో భాగంగా వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో ప్రతి 50 కుటుంబాలకు వాలంటీరును నియమించి సేకరిస్తున్న వ్యక్తిగత డేటాని సేకరించి ఎంపిడిఒ, తహశీల్దార్, కలెక్టర్ దగ్గరో ఉంటే మాకు ఎటువంటి అభ్యంతరం లేదని, వాలంటీర్లు అనే వాళ్ళ ప్రజా సొమ్మును గౌరవ వేతనంగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. వాలంటీర్ వ్యవస్థ సేకరించే డేటా హైదరాబాదులో ఉండే ఒక ప్రవేట్ సాఫ్ట్ వేర్ కంపెనీ సర్వర్‌లో దాచుకుంటోందన్నారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ ప్రతిపక్షాలు అందరి కంటే ముందుగా నిర్దిష్టమైన సమాచారం తీసుకొని వెలుగులోకి తెచ్చారన్నారు. ఇది ఆయన ముందుచూపుకు నిదర్శనమని కొనియాడారు. ప్రజలను మోసం చేస్తున్న కొంతమంది వాలంటీర్లను వెనుకేసుకొని అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులు పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి రాద్ధాంత చేయడం సిగ్గుచేటన్నారు. వాలంటీర్ సంఘం అధ్యక్షులు అని చెప్పుకునే అంగళ్లు గ్రామంలో నివాసముండే దాసరి సందీప్ కుమార్ ఇతను పవన్ కల్యాణ్ అంతు చూస్తా అని వ్యాఖ్యలు చేయడం వాలంటీర్స్ సంఘం నాయకుడు సందీప్ ఆయనకు తోడుగా మరో మహిళా వాలంటీర్ కర్ణాటక మద్యం కేసులో అరెస్టు అయ్యారని, వీరా పవన్ కల్యాణ్‌ను విమర్శించేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారి గురించి పవన్ కల్యాణ్ మాట్లాడితే స్థానికంగా ఉండే వైసిపి నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, మదనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, అర్జున, చంద్రశేఖర, లవన్న, నవాజ్, నాగవేణి, రమణ, నారాయణ స్వామి, ఆది నారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాందాస్ చౌదరి

భవన నిర్మాణ కార్మికులకు వరం పిఎంఇజిపి పథకం

సమావేశంలో మాట్లాడుతున్న బోధిషావలి

ప్రజాశక్తి-పీలేరు

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం భవన నిర్మాణ కార్మికులకు వరం లాంటిదని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి తెలిపారు. స్త్రీ శక్తి భవన్‌లో శుక్రవారం పీలేరు, కలికిరి, కెవి పల్లి మండలాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులకు పిఎంఇజిపి పథకం యొక్క లక్ష్యాలు, అర్హతలు, దరఖాస్తు చేసుకునే విధానం, దరఖాస్తు దారులకు లభించే ప్రోత్సాహకాల గురించి వివరించారు. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అందిస్తున్న ఈ పథకం ద్వారా తయారీ సేవా రంగాల్లో స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు సాయం అందుతుందన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్నిలోని సంప్రదాయ వృత్తి పని వారికి, పట్టణాల్లోని నిరుపేద నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తయారీ రంగాల్లో గరిష్టంగా రూ.50 లక్షలు, సేవా రంగంలో గరిష్టంగా రూ.20 లక్షలు విలువ చేసే యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చని వివరించారు. అందుకు 18 ఏళ్ల పైబడి కనీసం 8వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర బహుజన సంఘం అధ్యక్షుడు బలరామ్ మాట్లాడుతూ కొంతమంది భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కల్పించి 60 అప్లికేషన్ల వరకు ఈ సందర్భంగా తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాకు సంబంధించిన అన్ని మండలాల్లోని భవన నిర్మాణ కార్మికులకు పిఎంఇజిపి పథకంపై అవగాహన కల్పించి, కొంతమందికి ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశం కల్పించేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. ఐపిఒ శంకరప్ప మాట్లాడుతూ ఈ పథకం ద్వారా జిల్లాలో అర్హత ఉన్న ప్రతి అభ్యర్థి యూనిట్ల స్థాపనకు అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో బహుజన సంఘం వాలంటీర్ మమత, కలికిరి పంచాయతీ అధ్యక్షుడు వెంకటేష్, మహల్ పంచాయతీ అధ్యక్షుడు మోదీన్ భాష, గుండ్లూరు పంచాయతీ అధ్యక్షుడు ఆనంద, కెవి పల్లి పంచాయతీ అధ్యక్షులు రహమతుల్లా, పీలేరు టౌన్ అధ్యక్షుడు చంద్ర, బోడుమల్ల వారి పల్లి పంచాయతీ అధ్యక్షుడు రెడ్డప్ప, బహుజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఇఒలు, ఉపాధ్యాయులు

గురువుల స్థానం భర్తీ చేయలేనిది

ప్రజాశక్తి-నందలూరు

టెక్నాలజీ ఎంత అభివృద్ధి సాధించినా, గురువులకు ప్రత్యా మ్నాయం కాలేదని, గురువుల స్థానం ఎప్పటికీ పదిలమేనని మండల విద్యాశా ఖాధికారులు నాగయ్య, అనంతకృష్ణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ తురకపల్లె ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి, విద్యా ర్థుల పురోభివృద్ధికి ఇతోధికంగా కృషిచేసి, పాఠశాలలో దీర్ఘకాలం పనిచేసి తల్లిదం డ్రుల, ప్రజల మన్ననలను పొంది అంకితభావం కలిగిన ఉపాధ్యా యులు అల్లం అశోక్‌కుమార్, షేక్ హఫీజుల్లా, మేకల నాగ మల్లేశ్వరిలను సత్కరించడం సంతోషకరమైన విషయ మన్నారు. పాటూరు పంచాయితీ తురకపల్లెలో పనిచేస్తూ, ఇటీవల జరిగిన పదోన్నతులు, బదిలీలలో ఇతర పాఠశాల లకు వెళ్లిన ఉపాధ్యాయులను శాలువా, పూలమాల, జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతల సేవలను పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ కొనియాడారు. అనంతరం అల్లం అశోక్ కుమార్ ఆధ్వర్యాన విద్యార్థులందరికీ నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, మెండర్లు గల సెట్‌ను విద్యాశాఖాధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు హరిప్రియ, రాష్ట్రో పాధ్యాయ సంఘం నందలూరు మండలశాఖ అధ్యక్షుడు పుత్తా లీలాకృష్ణయ్య, నాయకుడు శివఫణీంద్ర, పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి.వెంకటేశ్వరరావు, సహోపాధ్యాయుడు శ్రీనివాసరాజు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు

తాగునీటి పైప్‌లైన్ లీకేజీని అరికట్టండి

ప్రజాశక్తి - చిట్వేలి

మండల పరిధిలోని మైలపల్లి గ్రామపంచాయతీ బట్టువారిపల్లెలో అధిక బరువుతో వస్తున్న మైన్స్ లారీల వల్ల తాగునీటి పైప్‌లైన్ దెబ్బతి యుండని, పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి నీటి సమస్యను పరిష్కరించా లని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీరంతా రోడ్డుపై వృథాగాపోతోందన్నారు. మరమ్మతుల కోసం పంచాయతీ అధికారులకు విన్నవించినా స్పందించక పోవడంతో మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డులో పైపులు లీకేజీ కావడంతో రోడ్డుపై ఉండే మట్టి, మలినాలు తాగునీటిలో కలిసి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటితో అనారోగ్య పాలవు తున్నామని వాపో యారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి లీకేజీ సమస్యను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

లో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం

- కాలనీవాసుల హర్షం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని కరెంట్ కాలనీలో గత కొంత కాలంగాలో లో ఓల్టేజ్ సమస్య తలెత్తడంతో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో స్థానికులు సమస్యను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పలమనేరు నియోజకవర్గం పరిశీలకులు, మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్‌అహ్మద్ ఆధ్వ ర్యంలో విద్యుత్ అధి కారులతో శుక్రవారం

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

కాలనీలో విద్యుత్ స్తంభాలతోపాటు ట్రాన్స్ ఫార్మర్ సైతం ఏర్పాటు చేయిం దచీశీఅవగచారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ లోఓల్టేజ్ సమస్యతో చాలా ఇబ్బంది పడేవారమని, ఎప్పటి నుంచో ఉన్న సమ స్యను పరిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ, విద్యుత్ శాఖ ఎఇ గిరిధర్, సచి వాలయ కన్వీనర్ గుమ్మడికాయల చాంద్‌బాషా, లైన్‌మేన్ లక్ష్మి నారాయణ, విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్న శివప్రసాద్‌శర్మ

విద్యార్థులకు తిథి భోజనం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థి కీ.శే.యనమచింతల నాగ నితీష్ జ్ఞాపకార్థంగా పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు యనమచింతల శివప్రసాద్ శర్మ, భానుప్రియ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం తిథి భోజనం చేశారు. శివప్రసాద్ శర్మ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను దీవించారు. ప్రతి విద్యార్థి కూడా తమ తల్లిదండ్రులు పడే కష్టాన్ని చూసి తన బిడ్డ బాగా చదివినప్పుడే తల్లిదండ్రులు కూడా సంతోషిస్తారని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చి అందరూ వందశాతం ఉత్తీర్ణత సాధించాలని పదవ తరగతి విద్యార్థులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు.కార్యక్రమంలో నాగ, నితీష్, లలితాత్రేయ, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-నందలూరు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాయచోటిలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన టంగుటూరు జడ్‌పి హైస్కూల్ పీడీ పొలంకి గణేష్ బాబును టంగుటూరు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సిబ్బంది

గణేష్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చెయ్యేరు నదిలో పడిన పది మంది విద్యార్థులను కాపాడినట్లు గుర్తు చేశారు. షరీఫ్ అనే విద్యార్థిని నేషనల్ టెన్నిస్ బాల్ క్రికెట్, జావిద్ విద్యార్థిని రబ్బీలో రాష్ట్ర స్థాయికి ఆడేలా శిక్షణ ఇచ్చారన్నారు. క్రీడాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న గణేష్ బాబుకి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం సంతో షంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బాలికల వసతి గృహాలకు ఇన్‌ఛార్జి అధికారులే దిక్కు

రెండు రోజులు మాత్రమే విధుల్లో ఇన్‌ఛార్జి వార్డెన్లు

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలో బాలికల వసతి గృహాలను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. మండలంలో ఒక బాలికల వసతి గృహం, రెండు బిసి వసతి గృహాలు ఉన్నప్పటికీ ఏ ఒక్క వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హాస్టల్లో పనిచేసే హెడ్‌కుక్ పెత్తనం చేయడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయని విద్యా ర్థుల తల్లిదండ్రులు ఆరోపి స్తున్నారు. రాజంపేట, పుల్లంపేట, కోడూరు ప్రాం తాలలో విధులు నిర్వహిస్తున్న వార్డెన్లు వారంలో రెండు మూడు రోజులు మాత్రమే ఇక్కడ విధులు నిర్వహించి బాధ్యతను హెడ్‌కుక్‌కు వదలి వెళ తున్నారు. రాత్రి వేళల్లో స్టడీ అవర్స్‌లో చదువులో సమస్యలు ఏమైనా వస్తే ఎవరిని అడాగాలో తెలియక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ వసతి గృహాలలో విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా హెడ్ కుక్ బాధ్యత వహిం చాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలే బాలికల వసతి గృహాల పట్ల కొనసాగుతున్న నిర్లక్ష్యం ఇప్పటిది కాదని, గత కొంతకాలంగా పాఠశాలలు ప్రారంభమైన దశ నుంచే ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. వంట మను షులు, హెడ్ కుక్‌ల మధ్య సయోధ్య లేనికారణంగా కారణంగా బాలికల సమ స్యలు వర్ణనతీతంగా వుందని ఆవేదన చెందు తున్నారు. ఇటీవల వసతి

ఒకటవ బాలికల వసతిగృహం

గృహంలో చేరేందుకు వచ్చిన బాలికల తల్లిదండ్రులు ఇక్కడి పరిస్థితులు గవ ?నించి మాను కున్నవారు ఎందరో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా సంబం ధిత ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించి, మానవత దృక్పథంతో బాలి కలు వసతి గృహాలకు పర్మినెంట్ హాస్టల్ వార్డెన్‌లను నియమించి రక్షణ కల్పించాలని బాలికల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : 'కొరముట్ల'

గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కె.బుడుగుంటపల్లి గ్రామ సచివాలయ పరిధి లోగల సమతానగర్‌లో సర్పంచ్ దార్ల చంద్రశేఖర్‌తో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు అందని వారు స్థానిక గ్రామ సచివాలయాలను సంప్రదిం చాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పాఠశాలల్లో జరుగు తున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పరిపాలన సాగి స్తున్నా రని అన్నారు. నవరత్నాలతో పేదలందరికీ సంక్షేమ పథకాలు అంది స్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. విద్యావ్యవస్థ నూతన ఒరవడి సృష్టించారని, నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారి పోయాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు కేటాయిం చా న్నారు. అమ్మఒడి పథకం పేద కుటుంబాలకు వరం లాంటిదని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఒకటవ తేది ఉదయాన్నే ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుం దన్నారు. సంక్షేమ పాలన కోసం మరోమారు వైసిపిని ఆదరించి మరల సిఎం జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రామ్మోహన్, ఎంపిడిఒ జాషువా, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, ఎపి టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, డైరెక్టర్ గుణిశెట్టి ప్రశాంతి, జడ్‌పిటిసి రత్నమ్మ, , బిసి మానిటరింగ్ సభ్యులు సుబ్ర హ్మణ్యం, ఉపసర్పంచ్ తోటశివసాయి, సర్పంచులు రామకృష్ణయ్య, గోపి, సూరి, బాబు, సచివాలయ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కంభంవారిపల్లి : అర్హత కలిగిన ప్రతి సంక్షేమ పథకం ప్రతి వ్యక్తికి అందిస్తున్నట్లు జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చింతల రామ చంద్రరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కమ్మవారిపల్లి పంచాయతీలో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతు న్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకట రమణా రెడ్డి, జడ్‌పిటిసి గజ్జలశ్రీ, సీనోరెడ్డి, ఎంపిటిసి ఈశ్వరయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య, నాయకులు సి.కె ఎర్రమరెడ్డి పాల్గొన్నారు.

కంభంవారిపల్లి : ఎమ్మెల్యే రామచంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

రైతు చెంతకే ప్రభుత్వ సేవలు : 'గడికోట'

ప్రజాశక్తి లక్కిరెడ్డిపల్లి

వైసిపి ప్రభుత్వం రైతు చెంతకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నదని ఎమ్మెల్యే గడిగోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మధిరేవులలో నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలు స్థానిక ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి రెడ్డయ్య, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మద్దిరేవుల సురేంద్రనాథ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. గ్రామాల్లో రైతుల ముంగి టకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రా లను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని సేవలను పొందాలని కోరారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలను, మందులను అందిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి రైతులకు అవసం ?మైన సలహాలు, సూచనలతోపాటు అవసరమైన ఇతర సేవలను అందిస్తు న్నారని చెప్పారు. ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు ఏర్పాటు కావడం హర్షదాయ కమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వ నాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్‌అమీర్, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఎంపిటిసిలు లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, సుబ్బరాయుడు, సర్పంచ్లు వెంకటనారాయణరెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటరమణ, రమణయ్య, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు దేవేంద్ర రెడ్డి, రామచంద్రయ్య, కొండా ప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచులు మద్దిరేవుల సంజీవరెడ్డి, రాజారెడ్డి, పిల్ల రంగారెడ్డి, శివమల్ రెడ్డి, శంకర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారదర్శకంగా స్కూల్ గేమ్స్ క్రీడా ఎంపికలు

ప్రజాశక్తి-కలికిరి

2023-24 సంవత్సరం స్కూల్ గేమ్స్ క్రీడా ఎంపికలు మండ లంలోని ప్రభుత్వ హై స్కూల్‌లో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్స్ పారదర్శకంగా జరిగాయని ప్రధానోపాధ్యాయులు ఎం.శారద తెలిపారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో 25 మంది, జడ్‌పి హెచ్‌ఎస్ చదివేవాండ్లపల్లిలో 30 మంది, ఎంజెపి కలికిరిలో 28 మంది, జడ్‌పిహెచ్‌ఎస్ (బాలికలు) కలికిరి 20 మంది, జడ్‌పిహెచ్‌ఎస్ మహల్ 20 మంది, జడ్‌పిహెచ్‌ఎస్ గడి(ఉర్దూ) 15 మంది, మహల్ (ఉర్దూ) 10 మంది, ఆదిస్ ఇండియన్ పబ్లిక్

పాఠశాల క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

స్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు నియోజ కవర్గస్థాయి పోటీలలో పాల్గొంటారని, ఈ సందర్భంగా క్రీడాకారులను మం డల సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌రెడ్డి, హెచ్‌ఎం శారద అభినందించారు. కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ టి.రెడ్డి మోహన్‌రెడ్డి వ్యాయామ ఉపా ధ్యాయులు పి.ఆర్ముగం, సి.రఘు, నియాజ్ ఉన్ని, గీతరియాజ్, ముబారక్ ఎన్.వెంకటరమణారెడ్డి పి.ఉమర్ ఖాన్‌లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. క్రీడల్లో సత్తాచాటాలని ప్రోత్సహించారు.

అర్హులందరికీ పక్కా గృహాలు : ఎంపిపి

లబ్ధిదారులకు ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపిపి శ్రీదేవిరవికుమార్

ప్రజాశక్తి-కలకడ

ఇళ్లులేని పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తున్న ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కలకడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాటవారి పల్లి పంచాయతికి సంబంధించి ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో గృహ లబ్ధిదారులకు ఇంటిపట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీదేవి రవికుమార్ మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవాలనే ప్రతి పేదవ వాడి కల నిజమైందని అన్నారు. చుక్కల భూము లపైన కూడా సర్వాధికారం కల్పిస్తూ, ఎన్నో ఏళ్ళ కల నెరవేరిందని అన్నారు. ప్రజలు అందరు వారి వారి భూముల పైన హక్కులు కల్పిస్తూ, గిరిజనులకు అటవీ భూమిని ఇస్తూ దాదాపు రెండు ఎకరాల అటవి భూమి పత్రాలు కుటుంబంలో ఉన్న పేద గిరిజనులకు ఇస్తున్నామన్నారు. జగనన్న కాలనీలో అన్ని వసతులు కల్పిస్తూ ప్రజలకి ఎంతో మేలు చేస్తుందని, పూర్తి ఇంటి నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. త్వరలోనే ఐదు లక్షల ఇళ్ళను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వర్ ?ఒడ్డి, సెక్రెటరీ షబానాభాను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చరిష్మంజలి, లబ్ది దారులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఈ నెల 18న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ నుంచి ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ రామ్మోహన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌పి ఆదేశాల మేరకు మండపాల ఏర్పాటుకు అనుమతి కొరకు పోలీస్ స్టేషనులో దరఖాస్తులు సమర్పించాలనీ, సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించిన తర్వాత డిఎస్‌పి కార్యాలయం ద్వారా అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని

మాట్లాడుతున్న ఎస్ఐ రామ్మోహన్

తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. విగ్రహాల వద్ద ఎటువంటి అశ్లీల నృత్యాలు చేపట్టకూడదన్నారు. డిజె సౌండ్ సిస్టమ్‌ను వినియోగించకూడదని చెప్పారు. విగ్రహాల వద్ద నిర్వాహకులు ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని పేర్కొన్నారు. అర్జితోపాటు పంచాయతీ, ఫైర్, ఎలక్ట్రిసిటీ శాఖ నుంచి ముందుగా పొందిన అనుమతి పత్రాలతోపాటు అన్ని వివరంగా పొందుపరచాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చిన్నారికి అన్నప్రాస చేస్తున్న సర్పంచ్ మణికంఠ

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కొత్తపేట సచివాలయ పరిధిలోని రాచపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార మహోత్సవ కార్యక్రమాన్ని సూపర్వైజర్ నిర్మలాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మణికంఠ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులకు పౌష్టి కాహారంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం నుంచి వచ్చే పాలు, గుడ్లు చిక్కీలు తదితర పౌష్టికాహారన్ని సద్వినియోగం చేసుకొని రక్తహీనతకు గురికాకుండా చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మణికంఠ, ఉప సర్పంచ్ సుబ్బరాజు, పంచాయతీ కార్యదర్శి గిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వై.నిర్మలాదేవి, ఎడబ్ల్యుటిలు ప్రమీల, పార్వతి, ఆదిలక్ష్మి, అమృత, ఎఎన్ఎంలు ఆశ కార్యకర్తలు ఆరోగ్యమిత్ర సిబ్బంది, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పల్లెబాట కార్యక్రమంలో వైసిపి నాయకులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయ ణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎర్రసానిపల్లె పంచాయతీలలో సుగుణమ్మ, నాగేంద్రబాబుల ఆధ్వర్యంలో పల్లెబాట జరిగింది. అధికారులు, నాయకులు ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్క రించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి చరిత్రలో ఘట్టంగా నిలిచారన్నారు. ప్రజలు అభివృద్ధి చూసి మరో మారు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎపిఒ అంజనప్ప, ఎఇ సుజాత, హరి, శేషాద్రి, రమణారెడ్డి, మధుకర్ రెడ్డి, కరీముల్లా భద్ర పాల్గొన్నారు.

కడప టిడిపి ఇన్‌ఛార్జిగా మాధవి నియామకం హర్షణీయం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

కడప నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జిగా రెడ్డప్పగారి మాధవిరెడ్డి నియమించడం చాలా సంతోషమని లక్కిరెడ్డి పల్లె మాజీ మార్కెట్ చైర్మన్, టిడిపి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్ర వారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ పటిష్టతకు మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సీఎం సొంత జిల్లాలో ఆర్ఆర్ కుటుంబం ఎంతో కష్టపడుతుందని, ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పనిచేస్తున్నారని అన్నారు. అంగళ్లు, పుంగనూరు ఘర్షణలో టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని, ఇవన్నీ ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్ నాగేంద్రరెడ్డి అన్వర్ బాషా, మండల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

దొంగతనం కేసులో నిందితుడికి జైలుశిక్ష

బి.కొత్తకోట : దొంగతనం కేసులో నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధించినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు..2022, అక్టోబర్ నెలలో ములకలచెరువు చెందిన ఆదినారాయణ బయప్పగారిపల్లి, మొగసాల మర్రిలోని ఓ ఆలయంలో హుండీని అపరించుకొని వెళ్లాడని చెప్పారు. అందు లోని రూ.4,500 నగదు దొంగలించినట్లు చెప్పారు. గ్రామస్తులు ఫిర్యాదు మేరకు మూడు రోజుల అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించా మన్నారు.అప్పటి నుంచి ఈ కేసు మదనపల్లి ఫస్ట్ ఎడిఎం కోర్టులో విచారణలో ఉందని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం ఫస్ట్ ఎడిఎం కోర్టు జడ్జి అసిఫా సుల్తానా తీర్పును వెలువరించారని అన్నారు. నిందితుడికి పది నెలలు జైలుశిక్ష, రూ.1500 జరిమానాను విధించారన్నారు. ఈ కేసును ఎపిఎం ఉమా దేవి వాదించారన్నారు. నిందితుడిని అరెస్టు చేసి శిక్ష పడేందుకు చొరవ చూపిన పోలీస్ సిబ్బందిని ఎస్‌పి, డిఎస్‌పి, రూరల్ సిఐలు అభినందిం చారన్నారు.

వేర్వేరు ఘటనలలో ఐదుగురు ఆత్మహత్యాయత్నం

మదనపల్లె అర్బన్ : వేర్వేరు కారణాలతో ఐదుగురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్సలు పొందుతున్నారు. ఇందుకు సంబంధించి ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మదనపల్లి అమ్మచెరువు మిట్ట ఎసి గోడౌన్ దగ్గర కాపురం ఉంటున్న ఆదిమూర్తి కుమార్తె కారుణ్య తల్లిదండ్రులు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని మనస్తాపంతో విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిదన్నారు. మండలంలోని గూటంవారిపల్లెకు చెందిన చెన్నారాయప్ప కొడుకు రెడ్డప్ప కుటుంబ కలహాలతో విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా స్థానికులు జిల్లా ఆస్పత్రిలో చేర్పించారని అన్నారు. నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి కు చెందిన సాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో కుటుంబీకులు జిల్లా ఆస్పత్రిలో చికిత్స చేయిస్తునారని పేర్కొన్నారు. కుటుంబ కలహాలతో విషం తాగి తంబళ్లపల్లి మండలం ఒకరాజుపల్లి పంచాయతీ వంకవారిపల్లికు చెందిన నరసప్ప కొడుకు శంకర్ విషం ద్రావణం తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడని అన్నారు. బి.కొత్తకోట మండలం గోల్లపల్లికి చెందిన నరసింహులు భార్య చంద్రకళ 29 ఇంట్లో గొడవ పడి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. తంబళ్లపల్లి మండలం కోసివారిపల్లికి చెందిన రామచంద్రారెడ్డి కుటుంబీకులతో గొడవపడి విషయం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో ఆస్పత్రిలో చేర్పించారని పేర్కొన్నారు. వీరంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్న తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనకు సంబంధించి ముదివేడు ఎస్ఐ ముబీన్‌తాజ్ తెలిపిన వివరాల మేరకు.. తమిళనాడుకు కంచికి చెందిన ఎం. విజయ మనోహర్(47) అనే లారీ డ్రైవర్ గురువారం రాత్రి అనంతపురం జిల్లా తాడిపత్రికి లారీ తీసుకుని వెళ్లాడని అన్నారు. అక్కడ కడప బండల లోడుతో తమిళనాడుకు రాత్రి బయలుదేరారని తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో కురబలకోట మండలం అంగళ్లు సమీపంలో దమ్మన్న బావి వద్దకు రాగానే జాతీయ రహదారిలో కల్వర్టు పనులు జరుగుతున్న ప్రదేశంలో ముందు వెళుతున్న కారు మట్టిలో కూరుకుపోయిందన్నారు. ఆగి ఉన్న కారును ఢీకొని లారీ బోల్తా పడినట్లు చెప్పారు. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ గాయపడగా, కారులో ఉన్న పిటిఎం మండలం మల్లెలకు చెందిన బాలకృష్ణశాస్త్రి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడని చెప్పారు. క్షతగాత్రులను108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు ఎస్ఐ తెలిపారు.